ong-5_ong-5.qxd 10/25/2026 11:24 PM Page 1



# దర్శి జనసేన మున్సిపల్ చైర్మన్‌గా దారం సుబ్బారావు ఏకిగ్రీవ ఎన్నిక



**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

దర్శి మున్సిపాలిటీ జనసేన అభ్యర్థిగా దారం సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో నామినేషన్‌లలో భాగంగా నామినేషన్లు అనంతరం చైర్మన్ అభ్యర్థిగా దారం సుబ్బారావు ఒక్కరే మిగలగా జనసేన పార్టీ మున్సిపాలిటీ అభ్యర్థిగా దారం సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన గతంలో సుబ్బారావు సతీమణి దారం నాగవేణి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుబ్బారావు సతీమణి నాగవేణి ప్రజలకి సేవలు అందించారు. దర్శి నియోజకవర్గంలో రైతులకి ప్రభుత్వ పథకాలను అందజేశారు. ఇప్పుడు మరల దర్శి మున్సిపాలిటీ జనసేన పార్టీ అభ్యర్థిగా దారం



సుబ్బారావు పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఎన్నికల అధికారి చేతుల మీదుగా ఏకగ్రీవ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వ నాయకులు దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్యలు నూతనంగా కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టిన కౌన్సిలర్లు.. దారం సుబ్బారావుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులు నీటి నమూనాలు తీయించుకోవాలి

**సంతనూతలపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఆక్వా రైతులు తప్పనిసరిగా తమ చెరువుల్లోని నీటి నమూనాలు తీయించి, పరీక్షలు చేయించుకోవాలని ఏడీఎఫ్. జాస్మిన్ పేర్కొన్నారు. ఒంగోలు ఏఎంసీ. ఆవరణలోని ఆక్వా పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి ఆయన మాట్లాడారు.. తదుపరి దస్త్రాలు, పరికరాల పనితీరు, నీటి నమూనాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హేచరీల నిర్వాహకులు, ఆక్వా రైతులు ఆయా చెరువులలో పంట సాగులో సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రయోగశాలలో నీటి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సిబ్బంది సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారిణి ఆశా, సిబ్బంది పిచ్చిరెడ్డి, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీని తదుపరి మండలంలో 10మంది జడ్పిటిసి అభ్యర్థినీలు ఆమోదం

**సంతనూతలపాడు, అక్టోబర్25, ప్రభాతవార్త**

స్కూటీని తదుపరి సంతనూతలపాడు మండలంలో వివిధ పార్టీలకు చెందిన పదిమంది జడ్పిటిసి అభ్యర్థిని లు ఆమోదింపబడ్డారు. టిడిపికి చెందిన నలుగురు, వైసీపీకి చెందిన నలుగురు, ఒకరు ఇండిపెండెంట్, మరొకరు సిపిఎం. అభ్యర్థిని లు గా వీరు నామినేషన్లు వేశారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం మూడు గంటల లోపు ఆయా పార్టీల వారు బి. ఫామ్ అందజేస్తే వారు ఆయా పార్టీ నేతలుగా పోటీలో ఉంటారు. మిగిలిన వారు ఇండిపెండెంట్ గా కొనసాగుతారు. వీరిలో టిడిపికి సంబంధించి సంతనూతలపాడు మండలంలోని మంగమూరుకు చెందిన మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపికృష్ణ సతీమణి దార్ల సరస్వతి, మండలంలోని పీ తక్కెళ్ళపాడు కు చెందిన మండల టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి టి. నరసింహారావు సతీమణి వసంత లక్ష్మీ, మండలంలోని మంగమూరుకు చెందిన కంకణాల నాగరాజు సతీమణి ఝాన్సీ సుధా, మండలంలోని ఎండ్లూరు గ్రామానికి చెందిన బిజెపి బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు బత్తుల ఆనంద్ కుమార్, సతీమణి అంజమ్మలు టిడిపి తరఫున నామినేషన్లు వేశారు. ఇక వైసిపి తరఫున మండలంలోని మంగమూరుకు చెందిన సీనియర్ వైసీపీ నాయకులు దమ్మాల శ్రీనివాసరావు సతీమణి కోటేశ్వరమ్మ, అదేవిధంగా మండలంలోని ఎనికెపాడు కు చెందిన తలారి యోగయ్య సతీమణి రమణమ్మ, అదే గ్రామానికి చెందిన తలారి మల్లికార్జునరావు సతీమణి రంగమ్మ, మండలంలోని మద్దులూరు మాజీ సర్పంచ్ మైనం అమర్నాథ్ సతీమణి బి.శైలజ లు వైసిపి తరఫున నామినేషన్లు వేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు సంకే సుబ్బారావు తన కుమార్తె స్వప్నను ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. సిపిఎం తరపున. మండలంలోని కామేపల్లివారిపాలెం గ్రామానికి చెందిన నెరుసుల శ్రీనివాసరావు సతీమణి ప్రేమ్‌కుమారి నామినేషన్ వేశారు. సంతనూతలపాడు మండలం జడ్పీటీసీ ఎస్సీ మహిళగా రిజర్వ్ అయింది.

## స్వామి వారి పాదుకల పూజల్లో చింతలపూడి

**అద్దంకి, అక్టోబరు 25, ప్రభాతవార్త :**



స్థానిక ఎన్‌టిఆర్ నగర్‌లో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి వారి దివ్యనామాలు, పాదుకల వద్ద ఆదివారం జరిగిన ప్రత్యేక పూజలలో అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు చింతలపూడి అశోక్ కుమార్‌కు, వుడత్తు సురేష్, కొత్తపోలిరెడ్డి, ఆలకుంట శ్రీనివాసరావులకు తదితరులకు అశీర్వదాలను తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ పూర్తి

- చైర్మన్ రేసులో 6గురు - 3వార్డులలో టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవం
- 29 వార్డులలో 68 మంది పోటీ - మున్సిపల్ కమీషనర్ రవీంద్ర వెల్లడి

**అద్దంకి, అక్టోబరు 25, ప్రభాతవార్త :**



అద్దంకి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అటు చైర్మన్, ఇటు కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ముగిసింది. అదివారం మున్సిపల్ కమీషనర్ రవీంద్ర వెల్లడించిన సమాచారం మేరకు చైర్మన్ పదవి రేసులో ఆరుగురు అభ్యర్థులు పోటీలో మిగిలారు. వీరిలో వైసిపి నుండి చైర్మన్ అభ్యర్థిగా వుడత్తు సురేష్, టిడిపి నుండి చైర్మన్ అభ్యర్థిగా కాకాని అశోక్‌తోపాటు మరో నలుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో వున్నారు. ఇక 32 మున్సిపల్ వార్డులకు గాను, 1,6,32 వార్డులలో టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఇక 29 వార్డులకు గాను, 68మంది అభ్యర్థులు పోటీలో వున్నారు. 29 వార్డులలో అధికార కూటమి నుండి టిడిపి, జనసేన అభ్యర్థులు పోటీలో వున్నారు. అదే విధంగా ప్రతిపక్ష వైసిపి నుండి కూడ 29 వార్డులలో అభ్యర్థులు పోటీలో వున్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో వున్నవారికి అధికారులు ఎన్నికల గుర్తులను కేటాయించారు.

## వలేటివారిపాలెం మండలంలో 44 నామినేషన్లు ఆమోదం

**వలేటివారిపాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



వలేటివారిపాలెం మండలంలో10 ఎంపిటీసీ స్థానాలకు సంబంధించిన21,22,23, తేదీల్లో నామినేషన్ల స్వీకరణ జరగగా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు మొత్తం 67 నామినేషన్ లో దాఖలు కాగా పరిశీలన అనంతరం 9,డబల్ ఎంట్రీ నామినేషన్లు14 తిరస్కరణకు గురికాగా 44, ఆమోదం పొందినట్లు మండల ప్రజాపరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. సుజయ్ కుమార్ తెలియజేశారు సెల్లు పాటు అయినా నామినేషన్ లో జనసేన 1, టిడిపి 24 వైయస్సార్సీపి 12,స్వతంత్ర అభ్యర్థులు 7, ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## ఇటుక బట్టీల కూలీల గుడెశలో అగ్ని ప్రమాదం

- 5 లక్షల దాక నష్టం

**అద్దంకి, అక్టోబరు 25, ప్రభాతవార్త :**



తిమ్మాయిపాలెం- శంఖరాపురం మధ్య దర్శి రోడ్డులో ఆదివారం అదుసుమల్లి హనుమంతరావు బట్టీ వద్ద కులీలు నివాసం వుండే పూరిగుడెశలు అగ్ని ప్రమాదానికి గురి అయ్యాయి. సుమారు 5లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ ప్రమాదానికి విద్యుత్ తీగ తెగి పడటమే అని భావిస్తున్నారు.

## ఒంగోలు కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి పార్టీల సమిష్టిపోటీ

- డివిజన్ల వారీగా అభ్యర్థుల వివరాలు వెల్లడించిన కూటమి నాయకులు
- కూటమి అభ్యర్థులను, మేయర్ అభ్యర్థి శ్రీశిల్పని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే దామచర్ల ,షేక్ రియాజ్, సెగ్గం శ్రీనివాసరావు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు భారతీయ జనతా పార్టీ పార్టీలు కూటమిగా కలిసి పోటీ చేస్తున్నాయని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒంగోలు నగరంలోని శాసనసభ్యుల నివాసంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించి, డివిజన్ల వారీగా పోటీ చేసే పార్టీల వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావుతో పాటు ఉడా చైర్మన్ షేక్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కంది రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఒంగోలు నగర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో పరస్పర అవగాహనతో డివిజన్ల వారీగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ):11వ, 22వ డివిజన్లలో పోటీ చేయనుంది. జనసేన పార్టీ: 1వ, 4వ, 32వ, 40వ, 50వ, 51వ డివిజన్లలో పోటీ చేయనుంది. తెలుగుదేశం పార్టీ - జనసేన స్నేహపూర్వక పోటీ: 17వ, 21వ, 26వ, 35వ, 38వ, 39వ, 46వ, 47వ, 48వ డివిజన్లలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు స్నేహపూర్వక పోటీలో పాల్గొననున్నట్లు కూటమి నాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ (టీడీపీ): తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేసే డివిజన్లు: 2, 3, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 18, 19, 20, 23, 24, 27, 28, 29, 30, 31, 33, 34, 36, 37, 41, 42, 43, 44, 45, 49, 52, 53, 54, 55, 56, 59, 60, 61, 62 డివిజన్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు నాయకులు వెల్లడించారు. మూడు డివిజన్‌లలో 25,57,58 డివిజన్ లలో తెలుగుదేశం పార్టీఅభ్యర్థులు ఏకీగ్రవం అవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ



రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఒంగోలు నగర ఓటర్లు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఒంగోలు నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి పార్టీల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, కూటమి తరఫున మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ నల్లమల్లి శ్రీశిల్పని కూడా భారీ మెజారిటీతో గెలిపించి, నగర అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. మూడు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తారని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఒంగోలు నగర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

## జావలిన్ త్రోలో ప్రథమ స్థానం సాధించిన జాహ్నవి రమ్యశ్రీ

**ముండ్లమూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో మార్కాపురంలో జరిగిన ప్రకాశం జిల్లా స్థాయి అథెలెటిక్స్ మీట్‌లో ముండ్లమూరులోనే మోడల్ జూనియర్ కాలేజీలో 9వ తరగతి చదువుతున్న పూసపాటి జాహ్నవి రమ్యశ్రీ అండర్ 19 విభాగం జావలిన్ త్రోలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆమెను దీవించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## దర్శి మున్సిపాలిటీ నూతన చైర్మన్ దారం సుబ్బారావు

- *28 వార్డు కౌన్సిలర్లు ఏకగ్రీవ ఎన్నిక*
- *అధికారిక ప్రకటన చేసి డిక్లరేషన్ సర్టిఫికెట్స్ అందజేసిన దర్శి మున్సిపల్ ఎన్నికల అధికారి కె.అర్జున్‌రావు*

**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



నూతనంగా ఎన్నికైన దర్శి మున్సిపల్ చైర్మన్ దారం సుబ్బారావు, టీటీపీ, జనసేన, బిజెపి 28 మంది కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేసిన దర్శి టీటీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీటీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. ఈ సందర్భంగా డాకర్ గొట్టిపాటి లక్ష్మీకి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసిన నూతన దర్శి మున్సిపల్ చైర్మన్ దారం సుబ్బారావు, టిడిపి, జనసేన, బిజెపి 28 వార్డుల కౌన్సిలర్లు.



1వ వార్డ్ ఇట్లా చంద్ర శేఖర్, 2వ వార్డ్: వెన్నపూస సాంబశివ, 3వ వార్డ్ : సందు చిన్న వెంకట రామయ్య, 4వ వార్డ్: గర్నిపూడి స్టివెన్, 5వ వార్డ్ : గొంగటి యేసు మని, 6వ వార్డ్ ధరనాసి కోమల్ కుమార్, 7వ వార్డ్:పఠాన్. సుభాని, 8వ వార్డ్ చాతరాసి శివ పార్వతి, 9వ యేరువ వెంకట సుబ్బారెడ్డి, 10వ వార్డ్ దిరిశాల రామకృష్ణ, 11వ వార్డ్ కంచర్ల చిన్నక్క, 12వ వార్డ్:జమిలి శైలజ, 13వ వార్డ్ మేడిశెట్టి నాగమణి, 14వ వార్డ్ నక్క చంద్ర, 15వ వార్డ్:వాడపల్లి సైదావలి, 16వ వార్డ్: అనమలమూరి ఖాజాబీ, 17వ వార్డ్:గొర్రె శ్రీను, 18వ వార్డ్: దేవండ్ల శ్రీనివాసులు, 19వ వార్డ్:బత్తుల నాగలక్ష్మీ, 20వ వార్డ్: గుంటూరు దీనమ్మ, 21వ వార్డ్ కుంచాల బాల సౌరి, 22వ వార్డ్: కణితి నాగభూషనా చారి, 23వ వార్డ్ ఊరిబిండి నాగమల్లేశ్వరి, 24వ వార్డ్ బొమ్మన బోయిన ఖాశిభి, 25వ వార్డ్ నారపుశెట్టి శ్రీరామ్, 26వ వార్డ్ షేక్ బుజ్జి, 27వ వార్డ్ జూపల్లి రూపావతి, 28వ వార్డ్ చెల్లు అంజనేయులు. కార్యక్రమంలో ప్రస్తుత మున్సిపల్‌చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి, దర్శి పట్టణ టీటీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను నేపథ్యంలో అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

**ఒంగోలు, ప్రభాతవార్త**



రానున్న అర్నాబ్ తుఫాను నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు సంబంధిత అధికారులతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంత అధికారుల అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులను వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారుల కు సూచించారు. జిల్లా ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. సాగర్ మిత్రను అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టే విధంగా మత్స్యకారులు అప్రమత్తం చేసే విధంగా ఉండాలని ఆయన సూచించారు. విలేజ్ లెవల్ అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. సిపిడిసిఎల్ అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరం ఉందన్నారు..

## డాక్టర్ భూసుపల్లికి గాడేపల్లి వారి సృజన సాహిత్య పురస్కారం

**అద్దంకి, అక్టోబరు 25, ప్రభాతవార్త**

స్థానిక చిన్ని శాంతయ్య పిచ్చమ్మగార్ల సేవాసదన్ లో సృజన సాహిత్య పురస్కారసభ గాడేపల్లి దివాకరదత్ అధ్యక్షతన జరిగింది. సభాహ్వానం అద్దంకి లేవిప్రసాద్ చేశారు. పాటిబండ్ల శ్రీమన్నారాయణ జ్యోతిప్రజ్వలన నిర్వహించారు. కీ.శే.గాడేపల్లి సీతారామమూర్తి స్మారక సృజన సాహిత్య పురస్కారం 2025 ఈ సభలో సృజన వ్యవస్థాపక అధ్యక్షులు డా.భూసురపల్లి వేంకటేశ్వర్లుకి ఇచ్చారు. పురస్కార ప్రదాతలు డా.గాడేపల్లి చంద్రదత్, గాడేపల్లి దివాకరదత్. డా.యు.దేవపాలన భూసురపల్లి కావ్యం అమ్మతలపులలో సభకు పరిచయం చేశారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి గాడేపల్లి సీతారామమూర్తి రచించిన పాపాయి ఖండకావ్యాన్ని క్లుప్తంగా పరిచయం చేశారు. కె.అనిలకుమారసూరి డా.భూసురపల్లి పసిడిమొగ్గలు చిరుకవితల్ని ఉదహరించారు. ఆర్.రాఘవరెడ్డి తనదైన శైలిలో భూసురపల్లి నేత్రధ్వని కావ్యంపై వ్యాఖ్యానించారు. ఇటీవల డా.భూసురపల్లికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన బోయి భీమన్న అవార్డు నిచ్చింది. బోయి భీమన్న అవార్డును, సీతారామమూర్తిగారి సృజన సాహిత్య పురస్కారాన్ని అందుకున్న భూసురపల్లిని విద్వాన్ జ్యోతి చంద్రమోళి, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, డి.వి.యం.సత్యనారాయణ పద్యాకవితలతో అభినందించారు. సాహిత్యవిశ్లేషకులు అన్నమనేని వెంకట్రావు, రచయితలు జాగర్లమూడి ప్రతాప్, నెమలిదిన్నె రమణారెడ్డి డా.భూసురపల్లిని అభినందిస్తూ ప్రసంగించారు. నిమ్మరాజు నాగేశ్వరరావు, రావూరి రంగయ్య, రోటరీ అధ్యక్షులు పువ్వాడ రామకోటేశ్వరరావు, పంతంగి ఆంజనేయులు, ధర్మవరపు శ్రావణ్ కుమార్, సయ్యద్ మోలాలి, మన్నం త్రిమూర్తులు,



పసుమర్తి కోటయ్య, కవయిత్రి యనమండ్ర వరలక్ష్మి భూసురపల్లిని అభినందించినవారిలో ఉన్నారు. అద్దంకి పురప్రముఖులు సందిరెడ్డి కొండలు, చప్పిడి వీరయ్య, షేక్ మస్తాన్, మలాది శ్రీనివాసరావు, శేషతల్పశాయి, కవి లక్కరాజు శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు కూడా అభినందించారు. సభాధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్ భూసురపల్లి కవిత్వం సామాజికస్పృహ కలిగి ఉంటుందని, వారి కవితాశిల్పం గొప్పదని అన్నారు. గాడేపల్లివారి కుటుంబసభ్యులు, సృజన కార్యవర్గం డా.భూసురపల్లిని సన్మాన పత్రంతోను, జ్ఞాపికతోను, పూలకిరీటంతోను, నగదుపురస్కారంతోను ఘనంగా సత్కరించారు. పురస్కారాన్ని అందుకున్న సృజన వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ తానెన్నో పురస్కారాల నందుకున్నా గాడేపల్లి వారి పురస్కారం తనకు ప్రత్యేకమైనదని, అద్దంకి మిత్రులను, కవిమిత్రులను కలుసుకోవటం తనకెప్పుడూ ఓ మధురానుభూతి అని అన్నారు.

# సదరంకు ఎన్నికల సంఘం అనుమతి

## - రాష్ట్ర దివ్యాంగుల అధ్యక్షుడు కాలేషా



**కందుకూరు అక్టోబరు 25 ప్రభాతవార్త**

దివ్యాంగులు సదరం సర్టిపికెట్లు పొందడానికి ఎన్నికల కోడ్‌ను సడలించినట్లు దివ్యాంగుల రాష్ట్రసంఘం అధ్యక్షుడు షేక్ కాలేషా తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్‌చంద్ర పునేఠా వైద్యఆరోగ్య సంక్షేమశాఖ సక్రెటరీకి లెటర్ ఆర్‌సీ1158, తేదీ 24.10.2026 ద్వారా అనుమతి మంజూరుచేసినట్ల ఆయన తెలిపారు. గత కొంతకాలంగా దివ్యాంగుల ఇబ్బందులు కాలేషా ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులు యధాతథంగా స్లాట్ బుక్ చేసుకోవడానికి, మెడికల్ క్యాంపులు నిర్వహించుకోవడానికి అనుమతి మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ నేపద్యంలో ఎన్నికల సంఘం అనుమతివ్వడంతో కాలేషాతోపాటు పలువురు దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సదరం సర్టిఫికెట్లు పొంది ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకోవాలని సూచించారు.

# బస్‌షెల్టర్ లేక ప్రయాణికుల ఇక్కట్లు

## - ఎండలో వేచి ఉన్న ప్రయాణికులు



**కొనకనమిట్ల, అక్టోబర్25,ప్రభాతవార్త**

మండల కేంద్రం కొనకనమిట్ల బస్టాండ్ కూడలిలో బస్సులు కోసం వేసి ఉండే ప్రయాణికులు బస్సు షెల్టర్ లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వేసి ఉండాల్సింది పరిస్థితితో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయ పనులపై, దూరప్రాంతాలకు వెళ్లేవారు ఇక్కడ బస్సుల కోసం వేసి ఉండేందుకు బస్సు షెల్టర్ లేకపోవడంతో పాటు, మూత్ర విసర్జన చేసేందుకు మూత్రశాల లేపడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళ ప్రయాణికుల అవస్థలు వర్ణాతీతం. నిత్యం వందల సంఖ్యలో ఇక్కడి నుంచి ఒంగోలు, మార్కాపురం, శ్రీశైలం, హైదరాబాద్, విజయవాడ , నెల్లూరు ఆపై ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులు వేచి ఉండేందుకు బస్సు షెల్టర్ లేకపోవడంతో బడ్డీ కొట్టుల పంచన వేసి ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని అంటున్నారు. ముఖ్యంగా మహిళ ప్రయాణికులకు మూత్రశాల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి బషెల్టర్, మూత్ర శాలను ఏర్పాటు చేయాలనీ అభ్యర్థిస్తున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జరుగుమల్లి, అక్టోబర్25, ప్రభాతవార్త**

జరుగుమల్లి మండలంలోని పైడిపాడు గ్రామంలో ఆర్‌డీఎస్ఎస్(ఆర్‌డీఎస్ఎస్) పథకం కింద విద్యుత్ పనులు చేపట్టనున్నందున, తేదీ 26.10.2026, సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పైడిపాడు గ్రామం, అక్కచెరువుపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అయితే, ఆయా గ్రామాల వినియోగదారుల సౌకర్యార్థం ఉదయం 6గంటల నుండి 9 గంటల వరకు 3ఫేజ్ విద్యుత్ సరఫరా అందించబడును. కావున, ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించవలసిందిగా కోరడమైనది. విద్యుత్ పనులు నిర్ణీత సమయం కంటే ముందుగా పూర్తయితే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించబడును. మండలవిద్యుత్ శాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియపరిచారు.

# గిద్దలూరు లాన్ టెన్నిస్ కోర్టుకు రోలర్ బహుకరణ




**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా గిద్దలూరులోని లాన్ టెన్నిస్ కోర్టుకు టెన్నిస్ క్రీడాకారుడు దప్పిలి వినోద్ రెడ్డి వారి తండ్రి గారైన కీర్తిశేషులు దప్పిలి రాజేంద్రప్రసాద్ రెడ్డి జ్ఞాపకార్థం రూ. 25 వేల ఖరీదు చేసే టెన్నిస్ రోలర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. జి. కె.మోహన్ రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ క్రీడను ప్రోత్సహించుట, అభివృద్ధి చేయుట కొరకు రోలర్‌ను బహుకరించిన వినోద్ రెడిని అభినందించారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి. హెచ్ రంగారెడ్డి, రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి పాలుగుళ్ళ త్రిమూర్తి రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాష, కోశాధికారి రంగయ్య, ఉపాధ్యక్షుడు శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ టపా ఖాదర్‌వలి, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్, జీవి రాఘవులు, కోటయ్య గౌడ్, రామచంద్రారెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, కోచ్ మురళీమోహన్ రెడ్డి, డాక్టర్ సందీప్, మహేష్ కుమార్, అబ్దుల్లా, ప్రదీప్ రెడ్డి, పృథ్వీ రెడ్డి, టెన్నిస్ మార్కర్స్ నాగరాజు, ఓబులేసు తదితరులు అభినందించారు.

# క్రిష్ణంశెట్టిపల్లిలో వర్షాల కోసం ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం క్రిష్ణంశెట్టిపల్లి గ్రామంలో వర్షాల కోసం ముస్లీం సోదరులు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపధ్యంలో..సంవృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలకు, రైతాంగానికి మేలు జరగాలని.. భగవంతుడు కరుణించి వర్షాలు కురిపించాలని వారు భక్తిశ్రద్ధల తో నమాజ్ ప్రార్థనలు చేపట్టారు.

# సాయిసురేఖను అభినందించిన ఎమ్మెల్యే



**కందుకూరు అక్టోబరు 25 ప్రభాతవార్త**

లింగసముద్రం మండలం ముత్యాలపాడు ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి కనపర్తి సాయిసురేఖ ఆదివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో కలిసిన ఆమెను ఎమ్మెల్యే ఇంటూరి ఏకగ్రీవ విజయం వైపు పయనిస్తున్నందుకు అభినందించారు. సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలన్నారు. తన ప్రాదేశిక పరిధిలో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపాడు తెదేపా అధ్యక్షుడు యల్లావుల మాధవ, మేదరమిట్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి విజయభాస్కర్, నాయకులు కంకణాల సుబ్బులు నాయుడు, కూరపాటి శ్రీను, బత్తల శ్రీను, ముత్తం మాల్యాద్రి మల్లెబోయిన మాలకొండ రాయుడు, కన్నె వెంకటేశ్వర్లు, కొండూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కందుకూరులో విద్యుత్ మహాసభలు




**కందుకూరు అక్టోబరు 25 ప్రభాతవార్త**

విద్యుత్ సిబ్బంది సమస్యలు పరిష్కారనిమిత్తం నవంబరు 15న కందుకూరులో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిస్కం 2వ మహాసభలు నిర్వహించనున్నారు. ఈ సభలను జయప్రదం చేయాలని యూనియన్ నేతలు ఆదివారం కోరారు. ఇందుకు సంబందించిన పోస్టర్‌ను కందుకూరు యూటీఎఫ్ కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిస్కం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు డి. వెంకటేశ్వరరావు, ఎల్. రాజు, యం. సి. హెచ్. వీరాంజనేయులు ప్రకాశం సర్కిల్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఐ. శ్రీనురెడ్డి, డి. రవికుమార్, కందుకూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. నాగేశ్వరరావు, యు. సుధాకర్, నాయకులు లక్ష్మణరావు, యస్. డి. నాయబ్ రసూల్, మధుసూదన్ రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేకు సహకరించండి

## - కమీషనర్ అనూషా



**కందుకూరు అక్టోబరు 25,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘ సాధారణ ఎన్నికల సందర్భముగా కందుకూరు పట్టణ పరిధిలో జరుగుతున్న ఓటర్ల వివరాల సేకరణకు సహకరించాలని కమీషనర్ కె. అనూషా పట్టణ ప్రజలకు సూచించారు. అన్ని వార్డులలోని ఎస్సీ ఎస్టీ, బీసీ, మహిళల ఓటర్ల సర్వే నిమిత్తం బిఎల్‌వోలు ఇంటింటికి వస్తున్నట్లు ఆమె తెలిపారు. కావున ప్రజలందరూ తమ ఇంటికి వచ్చే బిఎల్‌వోలకు కులం, వర్గం, లింగం మొదలైన వివరాలు తెలియజేసి, అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కమిషనర్ ప్రజలకు సూచించారు.

## నేడే పోలింగ్ స్టేషన్స్‌జాబితా విడుదల

### - 27 లోపు అభ్యంతరాలకు 27 గడువు

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్‌స్టేషన్స్ ముసాయిదా జాబితాను సోమవారం ప్రచురించనున్నట్లు కమీషనర్ అనూషా తెలిపారు. ఈ నెల 27వ తేదీలోపు అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియచేయాలని ఆమె సూచించారు. మున్సిపల్ కార్యాలయం తోపాటు ప్రభుత కార్యాలయాల, వార్డు సచివాలయాల నోటీస్ బోర్డులలో ప్రజల, రాజకీయ పక్షాల పరిశీలనార్థం అందుబాటులో ఉంచనున్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సరిహద్దులు లేదా భవనాల కేటాయింపుపై ఏవైనా అభ్యంతరాలు, లేదా సూచనలు ఉన్నట్లయితే సంబంధిత పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో తెలియచేయాలని కమీషనర్ కె. అనూషా ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైసీపీ నామినేషన్‌ల తిరస్కరణపై అప్పీల్



**కందుకూరు అక్టోబరు 25 ప్రభాతవార్త**

కందుకూరు నియోజకవర్గంలోని పలువురు వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులు తమ నామినేషన్‌ల తిరస్కరణపై ఆదివారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అప్పీల్ దాఖలు చేశారు. నియోజకవర్గంలోని కందుకూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం తదితర మండలాల్లోని సుమారు 21మందికిపైగా అభ్యర్థులు తమ అప్పీల్స్‌ను కందుకూరు వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ నేతృత్వంలో అందచేశారు. అదేవిదంగా డివిజన్‌లోని పొన్నలూరు మండలంకు చెందిన పలువురు నామినేషన్‌లు తిరస్కరణకు గురైన పలువురు ఎంపీటీసీ అభ్యర్థులు సైతం తమ అప్పీల్స్‌ను మాజీ మంత్రి కొండేపి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అందచేశారు.

# చల్లంగ చూడమ్మా ... గంగమ్మ

**తాళ్లూరు, అక్టోబర్25 ,ప్రభాతవార్త**



మండలం లోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, ప్రకాష్‌రావు శర్మలు, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించు కోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఛైర్మన్ సానె సురేష్, ఈవో నర్రా నారాయణరెడ్డి, ఆర్ఏ కాటూరి ప్రసాదు, సిబ్బంది పర్యవేక్షించారు.

## ప్రపంచంలో కర్ణాటక సంగీత వీణవాదానికి అత్యంత ప్రాధాన్యత ఉంది..

### - పొన్నూరు శ్రీనివాసులు...



**ఒంగోలు కల్చరల్,అక్టోబర్25 ,ప్రభాతవార్త**

భారతీయ సంగీతం ప్రపంచంలో కర్ణాటక సంగీతానికి, వీణానాదానికి అత్యంత ప్రాధాన్యత ఉందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసులు అన్నారు. ఒంగోలుకు చెందిన లలితా గాయత్రి సంగీత కళానిలయం విద్యార్థులు కర్ణాటక సంగీతంలో, వీణానాదంలో కలకత్తాకు చెందిన సార్బా భారతీయ సంగీత సంస్కృతి పరిషత్ సర్టిఫికెట్ కోర్స్, జూనియర్ డిప్లమాలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన 19 మంది విద్యార్థులకు పొన్నూరు శ్రీనివాసులు చేతుల మీదుగా సర్టిఫికెట్లను లలితా గాయత్రి సంగీత కళానిలయంలో సర్టిఫికెట్లు అందజేశారు. సంగీత సాహిత్యాలకు అది దేవత సరస్వతీ మాత అని, అందుకనే ఆమె కచ్ఛపి అన్న వీణను మీటుతూ దర్శనమిస్తుందని పొన్నూరు అన్నారు. కళాకారులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన అభ్యాసం ద్వారా సంగీతంలో, వీణానాదంలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. శిక్షకురాలు తూములూరు నాగలక్ష్మిని అభినందించారు. లలిత గాయత్రి సంగీత కళానిలయం ప్రిన్సిపాల్ తూములూరి నాగలక్ష్మి మాట్లాడుతూ తమ విద్యార్థులు కర్ణాటక సంగీతంలో, వీణానాదంలో ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా ఇద్దరు విద్యార్థులు డిస్టింక్షన్ ఋషి కాశీ కాశీ ఖండం ఋషి సాధించటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరవది నాగలక్ష్మితో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొన్నూరు శ్రీనివాసులు సంస్థ పక్షాన ఘనంగా సత్కరించారు.

# బెల్టు షాపుపై ఎక్సైజ్ అధికారుల దాడి.. ఇద్దరి అరెస్ట్

## - మొగిలిచర్లలో 13 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం

**లింగసముద్రం, అక్టోబర్25, ప్రభాతవార్త**

లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని కందుకూరు ఎక్సైజ్ సీఐ డి. మోలాలి వెల్లడించారు. ఈ దాడుల్లో ఒకరి వద్ద నుంచి 7, మరొకరి వద్ద నుంచి 6 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 13మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, నిందితులపై చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై కె. తేజేశ్వర్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# థాంక్యూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సార్



**లింగసముద్రం, అక్టోబర్25, ప్రభాతవార్త**

ఎంపీటీసీ ఎన్నికల్లో వెనుకబడిన వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించారు. మీ నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేస్తాను. మీ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటాను. థాంక్యూ సార్..అని లింగసముద్రం మండలం ముత్యాలపాడు గ్రామానికి చెందిన కనపర్తి సాయి సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. లింగసముద్రం మండలం ముత్యాలపాడు ఎంపీటీసీ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ తరఫున నిలిచిన సాయి సురేఖ ఏకగ్రీవం కాబోతున్నారు. ఈరోజు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి సాయిసురేఖ, చంద్రమౌళి దంపతులు ధన్యవాదాలు తెలుపుతూ సత్కరించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కూడా ఆమెను సత్కరించి, ఏకగ్రీవంగా ఎన్నిక కాబోతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు యల్లావుల మాధవ, మేదరమిట్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి విజయభాస్కర్, పార్టీ నాయకులు కంకణాల సుబ్బులునాయుడు, కూరపాటి శ్రీను, బత్తల శ్రీను, ముత్తం మాల్యాద్రి మల్లెబోయిన మాలకొండయుడు, కన్నె వెంకటేశ్వర్లు, కొండూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో లోకేశ్ రెడ్ బుక్ రాజ్యాంగం.. కనిగిరిలో ఉగ్ర రాజ్యాంగం..!

- నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే
- వైసీపీ అభ్యర్థులు, నాయకులపై దాడులు.. అధికారుల తీరుపై డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆగ్రహం
- ఎన్నికల తర్వాత పార్టీ ప్రక్షాళన చేపడతాం.. విలేకరుల సమావేశంలో స్పష్టీకరణ

**కనిగిరి, అక్టోబర్25, ప్రభాతవార్త**

రాష్ట్రంలో లోకేశ్ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుంటే.. కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. నామినేషన్లు వేయకుండా అభ్యర్థులను అడ్డుకోవడం, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని బతికించడానికి జరగాలి తప్ప.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి కాదని అన్నారు. కనిగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### నామినేషన్ల అడ్డగింతపై ఆగ్రహం :

కనిగిరి మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంపీపీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా వైసీపీ అభ్యర్థులకు అడ్డంకులు సృష్టించారని దద్దాల నారాయణ యాదవ్ ఆరోపించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వెళ్లిన అభ్యర్థులను అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చించివేయడం, పోలీసుల ద్వారా ఒత్తిడి తీసుకురావడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం లేకుండా చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయించాలి తప్ప.. ఎవరు పోటీలో ఉండాలో అధికారంలో ఉన్నవారు నిర్ణయించే పరిస్థితి రాకూడదన్నారు. ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించి, ఎన్నికల నిబంధనలను అందరికీ సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### పులి శాంతి నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరం :

కనిగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి పులి శాంతి నామినేషన్‌ను తిరస్కరించిన తీరుపై దద్దాల నారాయణ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నామినేషన్ల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, నామినేషన్ తిరస్కరణకు గల కారణాలను అధికారులు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు వ్యవహరించాలని అన్నారు.

### పోలీసుల తీరుపై విమర్శలు :

టీడీపీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని వైసీపీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దద్దాల నారాయణ యాదవ్ ఆరోపించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం, లాఠీచార్జి చేయడం వంటి చర్యలు క్షమించరానివని విమర్శించారు. ఎన్నికల సమయంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్ని పార్టీల అభ్యర్థులకు రక్షణ కల్పించాలని కోరారు.

### ఎన్నికల తర్వాత పార్టీ ప్రక్షాళన :

వైసీపీ అభ్యర్థులు, నాయకులపై దాడులకు పాల్పడిన కూటమి నాయకులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు. కూటమి నాయకులకు అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించిన అధికారులను కూడా వదిలి పెట్టబోమని అన్నారు. వైసీపీలో ఉంటూకూటమికి అనుకూలంగా పనిచేస్తున్నారని భావిస్తున్న వారిని సైతం గుర్తించి, స్థానిక ఎన్నికల అనంతరం పార్టీని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు.

### ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి :

నామినేషన్ దాఖలు చేయడం నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో ఎన్నికల నిబంధనలు సమానంగా అమలుకావాలని దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. అభ్యర్థుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులు, పోలీసులపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్నాయని చెబుతున్న ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీ అభ్యర్థులు, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





7:7.qxd 10/25/2026 11:34 PM Page 1



# స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించాలి

## : ఆప్ నేత మనీ నాయుడు



**మార్కాపురం, అక్టోబరు 25, ప్రభాతవార్త**

రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించి, నామినేషన్లకు అడ్డంకులు ఎదుర్కొన్న అభ్యర్థులకు మరో అవకాశం కల్పించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్. మనీ నాయుడు కోరారు. ఆదివారం మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంజాబ్‌లో, గతంలో ఢిల్లీలో తమ పార్టీ అందించిన పాలనను ఆంధ్రప్రదేశ్‌లోనూ అందించేందుకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, డబ్బు,మద్యం ప్రలోభాలకు తావివ్వకుండా ప్రజల విశ్వాసంతో ఎన్నికల్లో నిలుస్తున్నారని తెలిపారు. ఓటర్లు చీపురు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ రాష్ట్ర స్థానిక సంస్థల వ్యవహారాల ఇన్‌చార్జి కాటా వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అందరికీ సమాన అవకాశం కల్పించాలని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు వి సుదర్శన్ మాట్లాడుతూ, మార్కాపురం, పెద్దారవీడు జడ్పీటీసీ అభ్యర్థులు పగడాల రమణమ్మ, వేశపోగు కావ్యలకు మద్దతు ఇవ్వాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రాచీటి ఫిలిప్, అభ్యర్థులు, యువజన నాయకులు వి. చిన్నబాబు, గుడ్డెపోగు సాయి, ఎలకపాటి ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 32 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ ఫిరోజ్ ఏకగ్రీవం

### - రిటర్నింగ్ అధికారి విజయలక్ష్మీ నుంచి డిక్లరేషన్ ఫారం స్వీకరణ

**కనిగిరి, అక్టోబర్25, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపల్ ఎన్నికల్లో 32వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ ఫిరోజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయలక్ష్మీ నుంచి ఆయన డిక్లరేషన్ ఫారం స్వీకరించారు.32వ వార్డులో షేక్ ఫిరోజ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో టీడీపీ శ్రేణుల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా ఫిరోజ్ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రిటర్నింగ్ అధికారి డిక్లరేషన్ ఫారం అందజేయడంతో ఆయన ఎన్నికకు సంబంధించిన అధికారిక ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది.

# మార్కాపురం వార్త



## సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు

**కొనకనమిట్ల, అక్టోబర్25, ప్రభాతవార్త**

జరగనున్న ఎంపీటీసీ, జడ్పటిసి ఎన్నికల్లో భాగంగా కొనకనమిట్ల మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ బలగాలతో ఆదివారం కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో అల్లర్లకు, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని,అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై బి.శ్రీకాంత్ సూచించారు. సమస్యత్మక గ్రామమైన వాగుమడుగులో నిర్వహించిన పోలీసు కవాతు సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల నిమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.



## ఎంపీ మాగుంటను కలిసిన ఆకుపాటి

**పామూరు, అక్టోబర్25, ప్రభాతవార్త**



ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని జిల్లా ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులోని మాగుంట క్యాంపు కార్యాలయంలో తన మిత్రులతో కలిసి ఆయన ఘనంగా సన్మానించారు. ఒంగోలు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఎంపీపీ, జడ్పటిసి ఎన్నికల్లో ఆరు మండలాల్లో కూటమి అభ్యర్థులు క్లీన్ షిప్ చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్యాద్రి రెడ్డి, సయ్యద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం....

### - ఉద్యాన పంటలు, ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం.. .. ..బహుళ పంటల సాగుతో రైతులకు ప్రయోజనం..

### - కలెక్టర్ విజయ సునీత..

**మార్కాపురం, అక్టోబరు 25, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లాలో తరచూ ఎదురవుతున్న వర్షాభావ పరిస్థితులను అధిగమించి రైతుల ఆదాయాలను పెంచడమే లక్ష్యంగా ఉద్యానవన పంటలు, ప్రకృతి వ్యవసాయం,బహుళ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ సలహాదారు, రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. విజయ్ కుమార్ శనివారం జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో సమావేశమయ్యారు.జిల్లాలో వ్యవసాయాభివృద్ధి,రైతుల సమస్యలు, సాగునీటి వనరులు,ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై చర్చించారు. అంతకుముందు ఆయన త్రిపురాంతకం, అన్నసముద్రం, మేడపి ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించారు.జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టు ప్రాధాన్యతపై సమావేశంలో చర్చించారు. ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీటి లభ్యత పెరిగితే వ్యవసాయ రంగంలో కలిగే ప్రయోజనాలను సమీక్షించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ రైతులకు మేలు చేసే పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు.



**బహుళ పంటల సాగుతో ఆదాయం పెంపు..**

జిల్లాలో ఏకపంట సాగుకు బదులుగా అంతర పంటలు, బహుళ పంటల సాగు విధానాలను ప్రోత్సహించాలని విజయ్‌కుమార్ సూచించారు.దీని వల్ల రైతులు ఒకే పంటపై ఆధారపడే పరిస్థితిని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్న బంజరు,వ్యర్థ భూములను సాధ్యమైన మేరకు వ్యవసాయ సాగులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

# కనిగిరి మున్సిపల్ పీఠంపై టీడీపీ జెండా!

### - 30 వార్డులు ఏకగ్రీవం.. చైర్‌పర్సన్ అభ్యర్థి అచ్చాల తిరుపతమ్మ సైతం ఏకగ్రీవం

### - 6, 29వ వార్డుల్లో ఎన్నికలు.. ఏకగ్రీవ అభ్యర్థులకు డిక్లరేషన్లు

### - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందనలు

**కనిగిరి, అక్టోబర్25, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఏకగ్రీవమయ్యారు. మున్సిపాలిటీలోని మొత్తం 32 వార్డులకు గాను 6, 29వ వార్డులు మినహా మిగిలిన 30 వార్డుల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి అచ్చాల తిరుపతమ్మ కూడా ఏకగ్రీవం కావడంతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఏకగ్రీవమైన కౌన్సిలర్ అభ్యర్థులకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారాలు అందజేశారు.

**ఎమ్మెల్యే ఉగ్ర అభినందనలు :**

ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు.వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కౌన్సిలర్లుగా ఎంపికైన అభ్యర్థులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని కలిసి తమకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**వార్డుల వారీగా అభ్యర్థుల పేర్లు :**

1వ వార్డు: కొమరగిరి నాగమణి, 2వ వార్డు: ముత్తంగి మధుబాబు, 3వ వార్డు: బేరి నాగేంద్ర, 4వ వార్డు: ఎర్రబెల్లి దైవ కటాక్షం జనసేన, 5వ వార్డు: నక్క కొండమ్మ, 6వ వార్డు: ఎన్నికలు జరగాల్సి ఉంది, 7వ వార్డు: బోగాల పార్వతీ ప్రసాద్, 8వవార్డు: బొగసముద్రం రామసుబ్బయ్య, 9వ వార్డు: నరాల రమాదేవి,10వ వార్డు: ఎస్.కె. ఫయాజ్,11వ వార్డు: ఎస్.కె. గౌసియా, బేగం,12వ వార్డు: నగరికంటి సుధీర్, 13వ వార్డు: ఎస్.కె. బిస్మిల్లా,14వ వార్డు: ఎస్.కె. చిన్న ఖాసిం పీరా,15వ వార్డు: జయంపు సాలమ్మ, 16వ వార్డు: ఎస్.కె. సలీమా బీ, 17వ వార్డు: బుల్లా బాలబాబు, 18వ వార్డు: వహిదా షేక్, 19వ వార్డు: షేక్ వాయిదా, 20వ వార్డు: కొట్టే నాగ ప్రసాద్, 21వ వార్డు: బొగ్గరపు శ్రీలత, 22వ వార్డు: గారెపూడి శ్యామలాదేవి, 23వ వార్డు: మల్లెల రత్నమ్మ, 24వ వార్డు: రమాదేవి వెన్నా, 25వ వార్డు: యడవల్లి మనోజ్ రెడ్డి, 26వ వార్డు: గొనుగుంట పవన్ కుమార్, 27వ వార్డు: కనిగిరి ఆదిలక్ష్మీ, 28వ వార్డు: ఎస్.కె. ఫాతిమా, 29వ వార్డు: ఎన్నికలు జరగాల్సి ఉంది, 30వ వార్డు: నీలిశెట్టి అంజి నాయుడు, 31వ వార్డు: సోమిశెట్టి వెంకటలక్ష్మిరాజ్యం బీజేపీ, 32వ వార్డు: షేక్ ఫిరోజ్.

**మిగిలిన రెండు వార్డులపై ఆసక్తి :**

కనిగిరి మున్సిపాలిటీలో 30 వార్డులు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 6, 29వ వార్డుల్లో జరిగే ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. ఏకగ్రీవమైన అభ్యర్థులకు డిక్లరేషన్ ఫారాలు అందజేయడంతో ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి అచ్చాల తిరుపతమ్మ ఏకగ్రీవం కావడం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.





## స్థానిక సంస్థల ఎన్నికల వేళ వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు



**యర్రగొండపాలెం, అక్టోబర్25, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలవేళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశంపార్టీలోకి వరసల జోరందుకున్నాయి. ఏరాజకీయ పార్టీలోనైనా ఎన్నికల వేళలలో రాజకీయంగా సవాళ్లు ఎదురౌతున్న సమయంలో నాయకులు, శ్రేణులు కూడా విభేదాలు విస్మరించి ఐక్యంగా ముందుకు సాగుతారు. ఇక పార్టీ అధినాయకత్వం, నాయకులు కూడా పార్టీ శ్రేణులను, క్షేత్రస్థాయి నాయకులను కాపాడుకునేందుకు నడుం బిగించి రంగంలోకి దిగుతుంది.కానీ యర్రగొండపాలెం మండలంలో స్థానిక ఎన్నికల వేళ వైసీపీలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇక్కడి ద్వితీయ స్థాయి నాయకులు స్థానిక ఎన్నికలలో అధికార తెలుగుదేశంపార్టీకి లొంగిపోయారని నామినేషన్ల పర్వం వేళ జరిగిన చెదురు ముదురు సంఘటనల అనంతరం ప్రతి గ్రామంలో పుకార్లు రావడంతో గ్రామస్థాయిలో వైసీపీ, కార్యకర్తలు డీలా పడి పార్టీని వీడి అధికార తెలుగుదేశం పార్టీ గూటికి చేరుతున్నాట్లుగా తెలుస్తుంది. రానున్న పంచాయతీ ఎన్నికల ముందు ఈ వలసలు వెలుగొండ ప్రాజెక్టులా ఉధృతంగా సాగుతుండటం, వైసీపీ నాయకత్వం నిస్సహాయంగా చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. ఏదో ఒక గ్రామం ఒకరిద్దరు నాయకులు, అంటే ఏమోలే అనుకోవచ్చు. కానీ వైసీపీ నుంచి వలసల పర్వం. కొనసాగుతునే ఉంది.అందులో భాగంగా ఆదివారం కూడా యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామం నుంచి వైసీపీ బూత్ ఇంచార్జితో కలిసి చాలమంది మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరిని తెలుగుదేశం పార్టీకి చెందిన కండువలను కప్పి వెంగల్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి తాము టీడీపీలో చేరామని వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంత్రునాయక్, సత్యానారయణగౌడ్, చేకూరి సుబ్బారావు పాల్గొన్నారు.

## పొదిలి ఆర్టీసీ డిపోలో భగ్గుమంటున్న ఆందోళనలు

### - అధికారుల పక్షపాత వైఖరిపై ఎంప్లాయిస్ యూనియన్ సమరశంఖం

### - 14 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

### - సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం

### - హెచ్చరించిన యూనియన్ నాయకులు

**పొదిలి, అక్టోబర్25, ప్రభాతవార్త**

పొదిలి ఆర్టీసీ డిపో ఆవరణంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అధికారులు అవలంబిస్తున్న ఏకపక్ష, యూనియన్ పక్షపాత వైఖరికి నిరసనగా తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం నాటి దీక్షలో డ్రైవర్లు కె.వి. బాబు, ఎస్.కె.ఎస్. భాష కూర్చోగా, సీనియర్ ఉద్యోగులు డి.అంజయ్య,ప్రసాద్ పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ డిపో నిర్వహణలో అధికారులు అవలంబిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డిపో మేనేజర్ నిబంధనలకు విరుద్ధంగా చార్ట్ బ్లాంక్లను పూరించి అమలు చేయడాన్ని వెంటనే రద్దు చేసి, న్యాయబద్ధంగా ఒక నిర్దిష్టమైన విధానం ద్వారానే వాటిని పూరించాలని డిమాండ్ చేశారు. డిపోలో బస్సులు స్క్రాప్ కావడం వల్ల సర్వీసులు కోల్పోయి స్పేర్‌లో ఉన్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే క్రొత్త చార్టులు వేసి సీనియర్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే గ్యారేజీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కొంతమంది ఉద్యోగులు ఇష్టానుసారంగా ఎనిమిది గంటల డ్యూటీ చేయకుండా గంట రెండు గంటలు మాత్రమే చేసి వెళ్లిపోతున్నారని, వారందరిచేత తప్పనిసరిగా పూర్తి స్థాయి 8 గంటల డ్యూటీ చేయించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు టీఐ3కి సంబంధించిన బుకింగ్లలో సుబ్బయ్య పక్షపాత వైఖరిని అవలంబిస్తూ ఎంప్లాయిస్‌యూనియన్ సభ్యులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆయనపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ డిపో మేనేజర్ స్పందించకుండా మొండి వైఖరి అవలంబిస్తూ ఒక యూనియన్‌కు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని దేనిపక్షంలో న్యాయం జరిగే వరకు ఈ దీక్షలు కొనసాగిస్తామని హెచ్చరించారు. డిపో వైస్ ప్రెసిడెంట్ షేక్ భాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ ఎస్ డి ఏ బాజీ, రాష్ట్ర మెయిడ్నెస్ నెంబర్ బి కొండలరావు, డిపో సహాయ కార్యదర్శి ఎస్కె భాష, గ్యారేజీ సెక్రటరీ సుబ్బారావు, మెకానిక్ ఎస్.కె షాహిద్, గ్యారేజ్ ఉద్యోగులు, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




# ఉపసంహరణ అసలు లెక్కలు..!

### - బరిలో నిలిచేదెవరు.. బరి నుంచి తప్పుకునేదెవరు..?

### - అభ్యర్థుల బలాబలాలపై పార్టీల అంచనాలు.. అసమ్మతి నేతల వైఖరిపై ఉత్కంట..!

**పెద్దదోర్నాల, అక్టోబర్25, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి నామినేషన్ల ఉపసంహరణలపై పడింది. నామినేషన్ల దాఖలు సమయంలో హడావుడి చేసిన అభ్యర్థుల్లో చివరి వరకు బరిలో నిలిచేదెవరు? పోటీ నుంచి తప్పుకునేదెవరు? అన్నదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. అభ్యర్థుల అసలు బలాబలాలు ఉపసంహరణల సమయంలోనే బయటపడతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.

**అసలు పరీక్ష ఇప్పుడే ?:**

నామినేషన్ల దాఖలుతో ఎన్నికల సందడి ఊపందుకోగా, పరిశీలన ప్రక్రియలో అర్హులైన అభ్యర్థులెవరో తేలింది. ఇప్పుడు ఉపసంహరణల ఘట్టం రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది. ఒకే పార్టీ నుంచి పలువురు ఆశావహులు నామినేషన్లు దాఖలు చేసిన చోట ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఆసక్తికరం గా మారింది. బరిలో ఉన్న అభ్యర్థికి మద్దతుగా మిగిలిన వారు తప్పుకుంటారా? లేక స్వతంత్రంగా బరిలో నిలిచి పార్టీ అభ్యర్థికి సవాల్ విసురుతారా? అన్నది వేచి చూడాల్సిందే.

**బుజ్జగింపుల వెనుక రాజకీయ వ్యూహాలు! :**

అభ్యర్థుల ఉపసంహరణల కోసం నాయకులు తెరవెనుక చర్చలు, సంప్రదింపులు జరిపే అవకాశాలున్నాయి.కొన్నిచోట్ల పోటీని తగ్గించేందుకు ప్రయత్నాలు జరగవచ్చు. మరికొన్నిచోట్ల ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు బరిలో ఉండటంతో పోటీ మరింత రసవత్తరంగా మారవచ్చు.అయితే ఎవరు ఉపసంహరించు కుంటారు? ఎవరు చివరి వరకు నిలబడతారు? అనే విషయాలపై అధికారిక ప్రకటన వెలువడే వరకు స్పష్టత రానుంది.

**లెక్కలు మారుతాయా..**

**రాజకీయ సమీకరణాలు తిరగబడతాయా? :**

నామినేషన్ల సమయంలో కనిపించిన హడావుడి ఒక ఎత్తయితే, ఉపసంహరణల అనంతరం మిగిలే అభ్యర్థుల సంఖ్య మరో ఎత్తు. గ్రామస్థాయిలో వ్యక్తిగత పరిచయాలు, సామాజిక సమీకరణాలు, స్థానిక నాయకుల ప్రభావం, పార్టీల మధ్య పొత్తులు అభ్యర్థుల నిర్ణయాలను ప్రభావితం చేసే అవకాశముంది. అందుకే ఉపసంహరణల ఘట్టాన్ని అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి.

**చివరకు మిగిలేదెవరు? :**

దోర్నాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు ఏ మలుపు తిరుగుతుందన్నది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. నామినేషన్ల దాఖలు, పరిశీలన పూర్తయిన నేపథ్యంలో ఉపసంహరణల అనంతరం బరిలో మిగిలే అభ్యర్థులే అసలు రాజకీయ బలాబలాలకు అద్దం పట్టనున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎంతమంది సహకరిస్తారు? అసమ్మతి నేతలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? స్వతంత్ర అభ్యర్థులు ఎంతమంది పోటీలో నిలుస్తారు? అన్న ప్రశ్నలకు ఉపసంహరణల ఘట్టంతో సమాధానం లభించనుంది.ఇప్పటివరకు నామినేషన్ల సందడి.. ఇక ఉపసంహరణల అసలు లెక్కలు..!.

# ఎంపీపీ అభ్యర్థి ఎవరు? వైకాపాలో ఉత్కంట..!

### - టీడీపీ అభ్యర్థిగా భూమిని నాగమ్మ ప్రకటన..

### - వైఎస్సార్‌సీపీలో ఇంకా వీడని సస్పెన్స్

### - అభ్యర్థి ప్రకటనలో జాప్యంపై దోర్నాలలో జోరుగా చర్చ

**పెద్దదోర్నాల, అక్టోబర్25, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండల ఎంపీపీ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో మండల రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎంపీపీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ భూమిని నాగమ్మ పేరును ప్రకటించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థి ఎవరనే అంశంపై ఇంకా స్పష్టత రాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.టీడీపీ అభ్యర్థిగా భూమిని నాగమ్మ పేరు తెరపైకి రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఎంపీపీ అభ్యర్థిత్వంపై స్పష్టత ఏర్పడింది. మరోవైపు వైఎస్సార్‌సీపీ మాత్రం తమ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆ పార్టీ ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.ఎస్టీ మహిళకు రిజర్వ్ అయిన ఈ పదవికి పార్టీ ఎవరిని ఎంపిక చేస్తుందన్నది ఆసక్తిగా మారింది.

**వైకాపా.. ప్రకటనలో జాప్యమెందుకు?:**

రాజకీయ పరిణామాలను వేగంగా అంచనా వేస్తూ ముందుకు సాగుతుందని భావించే వైఎస్సార్‌సీపీలో ఎంపీపీ అభ్యర్థి ఎంపికపై ప్రకటనఆలస్యం కావడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మార్కాపురం జిల్లా కోర్టులో లాయర్‌గా పనిచేస్తున్న మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. బాలు నాయక్ తల్లి కాశమ్మ భాయ్ పోటీలో నిలిపేందుకు ముందుకు రాగా వైకాపా నేతలు ప్రోత్సహించలేదని, వైకాపా నేతలు నిర్లక్ష్యం వహించారని ఆమె అసలు నామినేషన్ వేయలేదు.సామాజిక, రాజకీయ సమీకరణాలను బేరీజు వేస్తున్నారా? పార్టీ నాయకుల మధ్య ఏకాభిప్రాయం కోసం ఎదురుచూస్తున్నారా? అన్న చర్చలు స్థానికంగా సాగుతున్నాయి. అయితే, పార్టీ అభ్యర్థిని ఇంకా ప్రకటించకపోవడానికి అసలు కారణం ఏమిటనేది అధికారికంగా తెలియాల్సి ఉంది.

**ఉపసంహరణ తర్వాతే అసలు లెక్కలా? :**

స్థానిక సంస్థల ఎన్నికల వేళ అభ్యర్థుల ఎంపికతో పాటు అసమ్మతి నాయకుల పాత్ర కూడా కీలకంగా మారే అవకాశం ఉంది. ఎంపీపీ పదవికి వైకాపా అభ్యర్థి ప్రకటన వెలువడిన తర్వాత రాజకీయ సమీకరణలు ఏ విధంగా మారుతాయి? ఆశావాహులు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా? అసమ్మతి స్వరాలు వినిపిస్తాయా? అన్నది వేచి చూడాల్సిందే. టిడిపి అభ్యర్థి ప్రకటనతో ఒకవైపు స్పష్టత రాగా, వైకాపా అభ్యర్థి ఎవరనే ప్రశ్న మాత్రం ఇంకా సమాధానము కోసం ఎదురుచూస్తుంది. దీంతో వైకాపా అభ్యర్థి ఎవరు? అన్నదే ప్రస్తుతం పెద్ద దోర్నాలలో ప్రధాన రాజకీయ చర్చగా మారింది.

ong-8_ong-8.qxd 10/25/2026 11:24 PM Page 1



## నాలుగు దశాబ్దాల అయ్యప్పల కలలు

# సాకారమవుతున్న శుభసమయం

- నేటి నుంచి ప్రతిష్ఠా మహోత్సవ పూజలు ప్రారంభం
- గురువారం ఉదయం 7.59 నిమిషాల శుభలగ్నంలో
- అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠాపన

**కొరిసపాడు, అక్టోబరు 25, ప్రభాతవార్త :** మండలంలోని మేదరమెట్ల గ్రామంలో నాలుగు దశాబ్దాల అయ్యప్ప స్వాముల కలలు ఫలించి ఆ శబరి గిరీశుడు, హరిహర పుత్రుడు అయిన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం ఇటీవలనే పూర్తయింది. సోమవారం నుంచి స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వివరాల లోకి వెళితే 1990 ప్రారంభంలో ఆనాడు అయ్యప్ప స్వామి దీక్ష మాలలు ధరించినఅయ్యప్ప స్వాములు మేదరమెట్ల గ్రామంలో స్వామి ఆలయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. వారి ఆశయం మేరకు గ్రామంలోని అయ్యప్ప స్వామి భక్తులు ,దాతలు ఆనాటి జాతీయ రహదారి ఇప్పుడుపాత గుంటూరు రోడ్డు గా పిలవబడుతున్న రహదారి పక్కన ఒక్కొక్కరు ఒక సెంటు చొప్పున 20 సెంట్లు భూమిని స్వామి ఆలయ నిర్మాణానికి భూమి కొనుగోలు చేయడాని కై సొమ్మునువిరాళంగా ఇచ్చారు. ఆనాటి నుంచి ఆలయ నిర్మాణానికి కొంత జాప్యం జరిగింది. గ్రామానికి చెందిన కర్నాటి సుబ్రహ్మణ్యం గురు స్వామి 2017 సెప్టెంబర్ 6వ తేదీన తాను చైర్మన్గా శ్రీ గణపతి మురుగన్ అయ్యప్ప సేవా సమితి పేరిట కమిటీని ఏర్పాటు చేశారు ఆనాటి నుంచి ఆలయ నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. గ్రామస్తులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ అక్టోబర్ నాటికి ఆలయం అన్ని హంగులతో నిర్మాణమవడంతో ఇప్పటికి 33 వసారిస్వామి దీక్ష మాల ధరించిన సుబ్రహ్మణ్య గురు స్వామి వేద





పండితులతో చర్చించి స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవాలకి శుభ ముహూర్తాలు నిర్ణయించారు. సుబ్రహ్మణ్య గురు స్వామి ప్రతిష్ట మహోత్సవాల గురించి వివరిస్తూ సోమవారం సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమై రాత్రి 8 గంటలకు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన యాగ శాల ప్రవేశం జరుగుతుందన్నారు. అనంతరం వేద పండితులతో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచన, అఖండస్థాపన తదితర పూజలు జరుగుతాయన్నారు. 27వ తేదీన ముందుగా విశ్వక్సేన పూజ తదితరాలు సాయంత్రం ఏడు గంటలకు సాయం సవన నవగ్రహ పూజ , నవగ్రహ హోమం వంటి విశేష పూజలు జరుగుతాయన్నారు. 28వ తారీకు బుధవారం నాడు విశ్వక్సేన పూజతో ప్రారంభమై పంచగవ్య ప్రాసన ,క్షీర, జలాధి వాసము వంటి పూజలు నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు గ్రామోత్సవము తదుపరి 5 గంటలకు ప్రభూతబలి,7 గంటలకు ధాతాది విశేష హోమములు ,సర్వదేవత ఆహ్వానము, శయనాది, పుష్పాదివాసం తర్వాత తీర్థ ప్రసాద గోష్టి జరుగుతుందన్నారు చివర రోజైన గురువారం నాడు ఉదయం5 గంటలకు విశ్వక్సేన పూజతో ప్రారంభమై పూజల అనంతరం వేద పండితులు నిర్ణయించిన శుభమూర్తమైన 7. 59 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త వృశ్చిక లగ్నంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట తో పాటుమాలికాపురతమ్మ వంటి పరివార దేవతలు, జీవధ్వజ స్తంభం ప్రతిష్టా కార్యక్రమాలు కూడా జరుగుతాయన్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం కూడా జరుగుతుందని గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు ఈ ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొని శబరి గిరీశుని అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామి అయ్యప్ప దయకు పాత్రులు కావలసిందిగా గురుస్వామి సుబ్రమణ్య స్వామి కోరారు.

## ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఎన్నిక

**ఉలవపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండల ఆర్యవైశ్య నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఉలవపాడు లో జరిగింది. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనమర్లపూడి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కందుకూరు కు చెందిన మోదడుగు వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా బలస సురేష్ కుమార్, కార్యదర్శిగా పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శిగా దివ్యానందగుప్త, కోశాధికారిగా మేడ అర్జున్ కుమార్, ఉప కోశాధికారిగా వక్కలగడ్డ మణికంఠ (అయ్యప్ప) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భముగా నూతన అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలంలోని ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూడి మురళి, మొక్కల మయూరీనాథ్ పాల్గొన్నారు.

## వైకాపాను వీడి 30 కుటుంబాలు తెదేపాలో చేరిక

- మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో
  టీడీపీలో చేరిన పాత మల్లాయపాలెం వైసీపీ కుటుంబాలు

**బల్లికురవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని మల్లాయపాలెం గ్రామానికి చెందిన చెందిన 30 వైకాపా కుటుంబాలు ఆ పార్టీని వీడి ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. సంతమాగులూరులోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాయకత్వంపై నమ్మకంతో పాటు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికలవే ళపాత మల్లాయపాలెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీలో చేరడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండి పోతురాజు, బండి వెంకటేశ్వర్లు, బండి కోటయ్య, జంగ్రజపల్లి పాలు, పునూరి లాజరు, అంజి, జంగ్రజపల్లి చిన్ననాగేశ్వరావు, జంగ్రజపల్లి గంగమ్మ, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ బచావో - దేశ్ బచావో ప్రచారానికి
## పీసీసీ కోఆర్డినేటర్‌గా కైపు వెంకట కృష్ణారెడ్డి నియామకం

- పార్టీ అప్పగించిన బాధ్యతను
  సమర్థవంతంగా నిర్వహిస్తా - వైఎస్ షర్మిలారెడ్డికి కృతజ్ఞతలు

**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న"ఓట్ బచావో - దేశ్ బచావో (ఓటును కాపాడండి - దేశాన్ని కాపాడండి) ప్రచార కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ కోఆర్డినేటర్‌గా కైపు వెంకట కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేసింది. నియామక పత్రం ప్రకారం, ఏఐసీసీపరిశీలకురాలు లక్ష్మీ హెబల్కర్‌తో సమన్వయం చేసుకుంటూ తనకు కేటాయించిన ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల నిర్వహణ, పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయ బాధ్యతలను ఆయన నిర్వర్తించనున్నారు. ఆయనకు కేటాయించిన ప్రాంతాలు:1.పల్నాడు జిల్లా.2. ప్రకాశం జిల్లా.3. ఒంగోలు నగరం. 4. నెల్లూరు జిల్లా 5. నెల్లూరు నగరం 6.తిరుపతి జిల్లా 7.తిరుపతి నగరం 8.చిత్తూరు జిల్లా 9.చిత్తూరు నగరం కైపు వెంకట కృష్ణారెడ్డి ప్రస్తుతం ఆల్ ఇండియా అన్‌ఆర్గనైజ్డ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్‌గా, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పీసీసీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## చర్చిల ప్రార్ధనలలో పాల్గొన్న చింతలపూడి

**అద్దంకి, అక్టోబరు 25, ప్రభాతవార్త :**



అద్దంకి పట్టణంలోని 8వ వార్డు, ఎన్‌టిఆర్ నగర్‌లోని చర్చిలలో అదివారం జరిగిన ప్రార్ధనలలో అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్‌లు ప్రార్ధనలలో అటు అశోక్ కుమార్, ఇటు వుడత్తు సురేష్, పోలిరెడ్డి, తన్నీరు విజయలక్ష్మి, తన్నీరు కొండలు, తదితరులు పాల్గొనగా, వీరిని పాస్టర్‌లు అశీర్వదించారు.



## చీమకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కూటమితోనే సాధ్యం

- ఎమ్మెల్యే బి. ఎన్., మాజీ మంత్రి శిద్దా

**చీమకుర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



చీమకుర్తి పట్టణ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావులు అన్నారు. చీమకుర్తి పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, చీమకుర్తి మున్సిపాలిటీ కూటమి చైర్మన్ అభ్యర్థి శిద్దా సుధాకర్‌తో పాటు కూటమి పార్టీలకు చెందిన 28 మంది వార్డు అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.చీమకుర్తి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థితో పాటు వార్డు అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు, ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మున్సిపాలిటీ పరిశీలకులు గంగరాజు, పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, కూటమి అభ్యర్థులు, ఆర్యవైశ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దారం సుబ్బారావుకు సన్మానం

**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



దర్శి మున్సిపాలిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన దారం సుబ్బారావుకి, దర్శి కౌన్సిలర్ గా 8వ వార్డు శాతవాసి శివ పార్వతి, సెల్లు అంజి ఎన్నుకోబడిన వినతి పత్రాలను అందించిన వెంటనే జనసేన పార్టీ కార్యాలయంకు చేరుకొని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించబడింది, ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ ఉల్లి బ్రహ్మయ్య, కోట హనుమంతరావు, పుప్పాల పాపారావు, శాతవాసి కొండయ్య, పసుపులేటి చిరంజీవి, కమతం కళ్యాణ్, మండాల హనుమంతరావు, పుప్పాల రుద్ర, జన సైనికులతో ఘన స్వాగతం పలికారు.

## సంతనూతలపాడు వాసవీ క్లబ్స్‌కు సూపర్ బెస్ట్ అవార్డులు అందజేత

**సంతనూతలపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ వీ20ఏ జిల్లా రీజియన్ 5 అవార్డుల ప్రదానోత్సవం రీజియన్ చైర్ పర్సన్ పైడిమర్రి శిరీష అధ్యక్షతన ఘనంగా ఉలవపాడు లో ఘనంగా జరిగినది. 2026 సంవత్సరంలో సంతనూతలపాడు వాసవి క్లబ్స్ చేసిన సేవా కార్యక్రమాలకు గాను వాసవీ క్లబ్ మరియు వాసవి మహిళా క్లబ్ సంతనూతలపాడు వారికి రీజియన్ లోని 13 క్లబ్బులో సూపర్ బెస్ట్ క్లబ్బులుగా, మరియు వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు వేమూరి వీర వెంకట నాగమణి, వాసవీ క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, సూపర్‌బెస్ట్ సెక్రటరీలుగా శిఘాకొల్లి రాజేష్ యస్.,జయశ్రీ, సూపర్ బెస్ట్ కోశాధికారులు గా పామిడి సుధాకర్, గాదంశెట్టి శ్రీలక్ష్మిలకు రీజియన్ చైర్ పర్సన్ పైడిమర్రి శిరీష అవార్డులను అందచేశారు.ఈ.కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్‌లు వేమూరి నాగేంద్ర ప్రసాదరావు, గ్రంధి లక్ష్మీప్రసాదరావు, చలువాది చంద్రావతిలు వాసవి మహిళ క్లబ్ అధ్యక్షులు వేమూరి నాగమణి, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, సెక్రటరీలు సిఘాకొల్లి రాజేష్, యస్.జయశ్రీ, కోశాధికారులు పామిడి సుధాకర్, గాదంశెట్టి శ్రీలక్ష్మి తదితరులు పాలొన్నారు.

## పోలింగ్ అధికారులకు రెండో దశ ఎన్నికల శిక్షణ

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా అర్బన్ ఎలక్షన్స్ నోడల్ అధికారి, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు ఆదివారం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీవీఆర్ బాయ్స్ హైస్కూల్, డీఆర్ఆర్ఎం హైస్కూల్‌లో పోలింగ్ అధికారులు (పీఓ), అసిస్టెంట్ పోలింగ్ అధికారులు (ఏపీవో)లకు నిర్వహిస్తున్న రెండో దశ ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

పోలింగ్ విధులపై అధికారులకు దిశానిర్దేశం:

ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ, ఎన్నికల విధులు, పోలింగ్ నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అధికారుల బాధ్యతలు, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు.

ఛాలెంజ్ ఓట్లు, టెండర్డ్ ఓట్లపై ప్రత్యేక అవగాహన:

పోలింగ్ సమయంలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా కింది అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.





ఓటరు గుర్తింపు:

ఓటరు గుర్తింపు పత్రాలు, ఓటరు జాబితాలోని వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలి.

ఛాలెంజ్ ఓట్లు:

ఓటరు గుర్తింపుపై అభ్యంతరం వ్యక్తమైనప్పుడు, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశిత విధానాన్ని అనుసరించి తగిన చర్యలు తీసుకోవాలి.

టెండర్డ్ ఓట్లు:

ఇప్పటికే మరొకరు తన పేరుతో ఓటు వేసినట్లు నిజమైన ఓటరు తెలియజేసినప్పుడు, నిబంధనల ప్రకారం టెండర్డ్ ఓటు ప్రక్రియను నిర్వహించాలి.

ఓటరు సిరా గుర్తు:

ఓటు హక్కును వినియోగించుకున్న ఓటరుకు నిబంధనల ప్రకారం సిరా గుర్తు వేయాలి.

బ్యాలెట్ యూనిట్ నిర్వహణ:

సంబంధిత ఎన్నికల విధానానికి అనుగుణంగా నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

పోలింగ్ రికార్డుల నిర్వహణ:

ఓటింగ్‌కు సంబంధించిన రిజిస్టర్లు, ఫారాలు, ఇతర ఎన్నికల పత్రాలను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలి.

నిబంధనల అమలు:

పోలింగ్ కేంద్రంలో అనుమానాస్పద పరిస్థితులు, అభ్యంతరాలు లేదా సమస్యలు తలెత్తినప్పుడు ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యవహరించి, అవసరమైన సందర్భాల్లో ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం తీసుకోవాలి.

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి అత్యంత కీలకం:

ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలకు అవకాశం లేకుండా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

# రసవత్తరంగా మారిన జడ్పిటిసి అభ్యర్థి ఎంపిక

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండల జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం అధికార పార్టీ అభ్యర్థి ఎంపిక రసవత్తరంగా మారింది. ఈ పదవిని మండలంలో కె తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కాకర్ల లక్ష్మీవరప్రసాద్ అలియాస్ చిన్న, పోతవరం గ్రామానికి చెందిన నన్నూరి శ్రీనివాసరావు, బి నిడమానూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి, అమ్మనబ్రోలుకు చెందిన ఈదర వెంకటకృష్ణారావు (నాని) తోపాటుగా కూటమి పార్టీలోని బిజెపి పార్టీ తరపు నుండి కావూరి వాసు నామినేషన్ దాఖలు చేశారు. పరిశీలన పూర్తయింది అభ్యర్థి ఎంపికలో తల మునకలవుతున్నారు. ఎవరికివారు తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని వారికున్న బలాలు సమీకరణాలు గెలుపుకు కావాల్సిన అంశాలపై ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ తో సంప్రదింపులు చేస్తూ ఉన్నారు. దీంతో అభ్యర్థి ఎంపిక పై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతుంది. బరిలో ఉన్న అభ్యర్థుల్లో ప్రధానంగా తక్కెళ్ళపాడు కు చెందిన లక్ష్మీ వర ప్రసాదు ముందు వరుసలోనే ఉన్నప్పటికీ కూడా మిగిలిన వారిని సర్దిచెప్పి అతనికి జడ్పిటిసి ఇచ్చేందుకు చేయాల్సిన ప్రయత్నాలను మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు గ్రామాల వారీగా మద్దతు కూడగడుతున్నారు. పోతవరం గురించి చెందిన నన్నూరి శ్రీనివాసరావు, లక్ష్మీవరప్రసాదు పేర్లను మంగళగిరి టిడిపి కార్యాలయం నుండి మండలంలోని ముఖ్య నాయకులకు ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ రావడంతో అభ్యర్థి ఎంపికపై చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి సతీమణి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుచిత్ర చౌదరి కూడా నిడమానూరుకు చెందిన శ్రీనివాసరెడ్డి అమ్మనబ్రోలుకు చెందిన వెంకటకృష్ణారావుల కొరకు మంగళగిరి టిడిపి కార్యాలయం కేంద్రంగా లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం స్థానిక శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ దృష్టికి సుచిత్ర చౌదరి వీరిద్దరి పేర్లను పరిశీలించమని ఆయన దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కూడా వీరి పట్ల సుముఖంగా లేకపోవడంతో మంగళగిరి టిడిపి ప్రధాన కార్యాలయం బాట ఆమె పట్టారు. అధికార పార్టీలో జడ్పిటిసి అభ్యర్థి ఎంపిక కష్టతరంగానే మారిందని సీనియర్ నాయకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక శాసనసభ్యులు సూచించిన వారికే జడ్పిటిసి బి ఫారం లభిస్తుందని మండలంలోని టిడిపి శ్రేణులు భావిస్తున్నారు. నామినేషన్ల పరిశీలన పూర్తయింది. మండలంలోని 19 ఎంపీటీసీలకు మొత్తం 184 నామినేషన్లు రావడం అవన్నీ కూడా పరిశీలనలో ఎటువంటి తీసివేతలు లేకుండా నామినేషన్లు మొత్తంగా స్క్రూట్నీలో రిటర్నింగ్ అధికారి ఖరారు చేశారు. ఆశావాహుల తాకిడితో శాసనసభ్యులు కార్యాలయం కిట కిట లాడుతుంది.

**- ఎమ్మెల్యే కార్యాలయానికి బారులు దీరిన ఆశావాహులు**

### ఉత్కంఠగా మారిన ఉప్పుగుండూరు ఎంపీటీసీ అభ్యర్థి ఎంపిక:

నాగులుప్పలపాడు మండలంలో కెల్లా మేజర్ పంచాయతీ అయినా ఉప్పుగుండూరు గ్రామంలోని ఒకటవ ఎంపీటీసీ అధికార పార్టీ టిడిపి అభ్యర్థి ఎంపిక ఉత్కంఠగా మారింది. ఆ సెగ్మెంటు ఓసి జనరల్ కావడం అదేవిధంగా ఆ సెగ్మెంట్లో 70 పైగా ఎస్సీ ఎస్టీలు ఉండటం ఆ టికెట్ను ఆయా సామాజిక వర్గాలు ఆశిస్తున్నారు. దీంతోపాటుగా జనరల్ సామాజిక వర్గాలు కూడా టికెట్ ని ఆశిస్తున్నప్పటికీ గెలుపు దిశగా పైనుంచి అభ్యర్థుల వైపే ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మగ్గుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఆ టికెట్ ను వైసీపీ పార్టీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆక్వా వ్యాపారి కందుల డానియల్ కు ఖరారు చేశారు. అధికార పార్టీ కూడా జనరల్ స్థానాల్లో ప్రతిపక్ష పార్టీ ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వడంతో మనం కూడా ఆ సామాజిక వర్గాలకు ఈ సెగ్మెంట్ బి ఫారం ఇస్తే ఎలా ఉంటుందని ఆరాతీస్తున్నట్లు సమాచారం. బరిలో గద్దె త్యాగరాజు జాలాది సురేంద్ర ఘట్టమనేని శ్రీనివాసరావు లు అధికార టిడిపి పార్టీలో రేసులో ఉన్నారు. వీరిలో త్యాగరాజుకు ఎస్సీ సామాజిక వర్గంలో మంచి పట్టు ఉండటం ఆ సెగ్మెంట్లో 3400 ఓట్లలో 1600 ఓట్లు ఎస్సీ సామాజిక వర్గంలోనే ఉండటంతో ఆ సెగ్మెంట్ తప్పకుండా ఎస్సీ అభ్యర్థులకే కేటాయించాలని పట్టుబడుతున్నారు అదేవిధంగా జనరల్ స్థానం మాకు అవకాశం కల్పించమని జాలాది సురేంద్ర ఘట్టమనేని శ్రీనివాసరావులు ఇరువురు వారి వారి ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. గ్రామంలో మరో రెండు వారాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు ఉండటం ఆ పంచాయతీ ఓసీ జనరల్ సర్పంచ్ అవడం దీని ఆధారంగా ఎంపీటీసీ ఎంపిక చేయాలని గ్రామంలోని టిడిపి పెద్దలు భావిస్తున్నారు ఎస్సీ సామాజిక వర్గానికి ఎంపీటీసీ ని కేటాయిస్తే వారందరూ కూడా రాబోయే పంచాయతీ ఎన్నికల్లో టిడిపి పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తారని భావిస్తున్నారు. అలా జరగకుంటే 1995 నుండి ఉప్పుగుండూరు ఒకటవ ఎంపీటీసీ స్థానం కాంగ్రెసు వైసీపీ పార్టీలకి తప్ప తెలుగుదేశం పార్టీ గెలిచిన దాఖలాలే లేనే లేవు. ఈ అంశాన్ని అక్కడ ఉండ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీ నాయకులను పట్టుబడుతున్నారు ప్రతిపక్ష పార్టీలో ఎస్సీ సామాజిక వర్గానికి ఆ టికెట్ కేటాయించారని తప్పనిసరిగా అధికార పార్టీలో కూడా ఎస్సీలకే కేటాయించాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. దీనిపై స్థానిక శాసనసభ్యులు గెలుపోటములు అభ్యర్థుల బలబలాలు పై విచారిస్తున్నట్లు సమాచారం. రాబోయే మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల్లో అధికార టిడిపి పార్టీ మొత్తం 19 స్థానాల్లో మెజార్టీ స్థానాలను సాధించి ఎంపిపి పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఆ దిశగా పావులు కదుపుతున్నారు అంతే సమాంతరంగా ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా నాగులుప్పలపాడు ఎంపీపీ పదవిపై ఒక కన్ను వేసి ఉంది. ఏది ఏమైనాప్పటికీ ఎంపీటీసీ ఎన్నికలు నాగులుప్పలపాడు మండలంలో రసవత్తరంగా మారింది అధికార పార్టీలో గ్రూపు తగాధలు ఎంపీటీసీ టికెట్ ని ఆశించి బంగపడిన వారందరినీ బుజ్జగించటం తో పాటు వారికి కావాల్సిన హామీలను ఇస్తూ వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకొని మండల ప్రాదేశిక నియోజకవర్గం ఎంపీటీసీ సభ్యులను ఎక్కువ మందిని గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో అధికార పార్టీ పావులు కలుపుతుంది. అదే సమాంతరంగా ప్రతిపక్ష వైసిపి పార్టీ కూడా నాగులప్పలపాడు ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఈపాటికి అన్ని సెగ్మెంట్లలో అభ్యర్థులను ముందుగా ఎంపిక చేసి ఎన్నికలలో సంబరానికి సన్నద్ధం అవుతున్నారు దీంతో మండల జడ్పిటిసిలు ఎంపీటీసీ ఎన్నికలతో మండల రాజకీయం రసవత్తరంగా మారింది.

10.10.qxd 10/25/2026 11:40 PM Page 1



## చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తమైన ఎస్ఎస్‌టీ బృందాలు



**కారంచేడు, అక్టోబర్25, ప్రభాతవార్త**
కారంచేడు మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ఎస్ఎస్‌టీ బృందాలు వాహన తనిఖీలను ముమ్మరం చేశాయి. ఆదివారం మండలంలోని వివిధ ప్రాంతాల్లో వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నగదు, ఇతర విలువైన వస్తువుల అక్రమ రవాణాపై అధికారులు నిఘా ఉంచారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అనుమానాస్పదంగా కనిపించే వాహనాలను ఆపి వాటిలోని వస్తువులను పరిశీలిస్తూ, ప్రయాణికుల వివరాలను సైతం తనిఖీ చేస్తున్నారు.వ్యాపార అవసరాలు, వ్యక్తిగత అవసరాల కోసం నగదు తీసుకెళ్లేవారు సంబంధిత లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచించారు. నగదు తరలింపునకు సంబంధించి సరైన పత్రాలు అందుబాటులో ఉంటే తనిఖీల సమయంలో అధికారులకు చూపించాలని తెలిపారు. ఆధారాలు లేని నగదు తరలింపుపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు, వాహనదారులు తనిఖీలకు సహకరించాలని, ఎన్నికల సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు నగదు అక్రమ రవాణా, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలను అరికట్టేందుకు సంబంధిత బృందాలు అప్రమత్తంగా ఉంటాయని వెల్లడించారు.

## విద్యార్థుల్లో కళా చైతన్యానికి వేదికగా బాలోత్సవాలు...

### - నవంబర్ 28, 29 తేదీల్లో నిర్వహణ...

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25 ప్రభావార్త**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసి, కళా నైపుణ్యాలను ప్రోత్సహించి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు పల్నాడు జిల్లా బాలోత్సవం వేదిక కానుందని పల్నాడు బాలోత్సవం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, కట్టా కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఆడిటోరియంలో వచ్చే నెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న పల్నాడు బాలోత్సవం 4 వ పిల్లల పండుగ, ఉపాధ్యాయుల 2 వ రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణా కమిటీ పరిచయ సభ జరిగింది. బాలోత్సవాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు,విద్యార్థుల భాగస్వామ్యం, కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. అధ్యక్షులు డా. షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ వచ్చే నెలలో నిర్వహించనున్న బాలోత్సవంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 15 వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని కట్టా కోటేశ్వరరావు అన్నారు. బాలోత్సవాల నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, దరువూరి శ్రావ్య పృద్వీరాజ్ (మేదరమెట్ల) ను సత్కరించారు. బాలోత్సవ 4 వ పిల్లల పండుగ నిర్వహణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు ఉవ్సాలనిర్వహణ నిమిత్తం రూ 4.5 లక్షల విరాళాన్ని అందించడం అభినందనీయమన్నారు.సమావేశంలో కమిటీసభ్యులుబిళ్ళ కంటి శ్రీనివాసరావు,ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

### ఆర్నాబ్ తుఫాను నేపథ్యంలో పల్నాడు జిల్లాలో మూడు విద్యుత్ కంట్రోల్ రూమ్‌లు..

### - ఎస్.ఈ మస్తాన్ రావు

**నరసరావుపేట క్రైమ్, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
ఆర్నాబ్ తుఫాను నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా సేవలు అందించేందుకు పల్నాడు జిల్లాలో మూడు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌లు పనిచేసేలా సిబ్బందిని నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తుఫాను సయంలో ప్రజలు విద్యుత్ భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు లేదా సంబంధిత సమస్యలపై సమాచారం అందించేందుకు కింది కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలని కోరారు.పల్నాడు జిల్లాలో7661019447తో పాటు నరసరావుపేట డివిజన్:9440817539,మాచర్ల డివిజన్: 9440817531 నెంబర్లను సంప్రదించాలన్నారు.తుఫాను ప్రభావం ఉన్న సమయంలో విద్యుత్ తీగలు తెగిపడినా, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నా వాటికి దూరంగా ఉండాలని, వాటిని తాకే ప్రయత్నం చేయరాదని సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే వెంటనే కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందించాలని నల్లూరి మస్తాన్ రావు కోరారు.

## ఎన్నికలు ముగిసే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు : కలెక్టర్

**నరసరావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
స్థానిక సంస్థల ఎన్నిలు ముగిసే వరకు పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు జిల్లా కలెక్టేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే క్షేత్రస్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కూడా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నిలు ముగిసే వరకు ఈ కార్యక్రమాలు నిలిపివేసిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కృత్తికా శుక్లా కోరారు.

### ఆల్ ఇండియా క్రాస్ కంట్రీ పోటీలకు కృష్ణేణి విద్యార్థులు ఎంపిక

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25 ప్రభావార్త**
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల క్రాస్ కంట్రీ పురుషులు, మహిళలు పోటీలు ఈనెల 23, 24 తేదీలలో కె.వి.ఆర్ అండ్ ఎం .కె .ఆర్ డిగ్రీ కళాశాల ఖాజీపాలెం లో నిర్వహించడం జరిగింది. ఇందులో మహిళల క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ లో తమ కళాశాలకు చెందిన జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిజేశారు. కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన ఎం .చౌడేశ్వరి మొదటి స్థానం, పి.నాగ చందు నాలుగవ స్థానం,ఎం. సామ్రాజ్యం ఐదవ స్థానం సాధించి విశ్విద్యాలయం క్రాస్ కంట్రీ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు కర్ణాటకలోని మంగుళూరు యూనివర్సిటీలో నవంబరు 11న నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు , డైరెక్టర్ కె.నాసరయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆది బాబు, ఎస్.కె సర్దార్,జి. శివన్నారాయణ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ఓగూరి కిరణ్‌కు మిస్టర్ ఇంటర్నేషనల్

### - సీ ఆఫ్ ఆరెంజ్ పరేడ్ బిరుదు సొంతం

**నరసరావుపేటటౌన్,అక్టోబర్25, ప్రభాతవార్త**
పల్నాడు జిల్లా నరరావుపేటకు చెందిన ఓగూరి కిరణ్ కాంత్ అమెరికాలో అంతర్జాతీయ గుర్తింపు సాధించారు.తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచారు. అమెరికాలోని ఓక్లహోమా రాష్ట్రం స్టిల్‌వాటర్‌లో ఉన్న ఓక్లహోమా స్టేట్ యూనివర్సిటీలో అక్టోబర్ 24న నిర్వాంచిన ప్రతిష్ఠాత్మక"సీ ఆఫ్ ఆరెంజ్ పరేడ్" కార్యక్రమంలో ఆయన మిస్టర్ ఇంటర్నేషనల్ - సీ ఆఫ్ ఆరెంజ్ పరేడ్" అనే విశిష్ట బిరుదును అందుకున్నారు. వాగ్దేవి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తనయుడైన కిరణ్ కాంత్ భారతదేశం తరఫున పాల్గొని త్ర్యేక గుర్తింపు పొందం విశేషం. అమెరికా గడ్డపై అంతర్జాతీయ స్థాయిలో ఆయన సాధించిన ఈ గౌరవం పట్టణంతో పాటు పల్నాడు జిల్లా,ఏపీకి గౌరవాన్ని తెచ్చింది.స్థానికంగా విద్యాభ్యాసం సాగించి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందిన కిరణ్ యుతలోస్ఫూర్తిని నింపారు. ప్రతిభ, పట్టుదతో ముందుకు సాగితే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని కిరణ్ కాంత్ సాధించిన ఘత చాటిచెబుతోంది.

# రాష్ట్రంలో రావణ రాజ్యం నడుస్తుంది. ఎన్నికలు ఎందుకు ?

## - నామినేట్ చేసుకోవచ్చు కదా?.. గంగసాని ధ్వజం



**పామూరు, అక్టోబర్25, ప్రభాతవార్త**
రాష్ట్రంలో రావణ రాజ్యం నడుస్తుందని అరాచకాలు దాడులు దౌర్జన్యాలతో వైసిపి నాయకులను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో పాల్గొనకుండా చేస్తున్నారని పామూరు మండల వైసిపి అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ధ్వజమెత్తారు. వైసీపీ కనిగిరి నియోజకవర్గం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ పాటికి ఎన్నికలు ఎందుకని ఎంపీపీ పదవులను నామినేట్ పోస్టులుగా ప్రకటించుకోవచ్చు కదా అని గంగసాని తెలిపారు. రెడ్ బుక్కు రాజ్యాంగం కనిగిరి నియోజకవర్గంలో అమలు జరుగుతుందన్నారు. 2019 నుంచి 24 వరకు రాష్ట్రంలో రామరాజ్యం కొనసాగిందని ప్రస్తుతం రావణ రాజ్యం నడుస్తుందన్నారు. ప్రతి ఒక్క విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్లెసీమల్లో చురవించి తాత్కాలికంగా అధికార పార్టీ నాయకులు రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటుల సహజమని కానీ ఈ విధంగా అడ్డదారుల్లో గెలుపును సొంతం చేసుకుని విర్రవీగటం సమంజసం కాదన్నారు. వైసిపి అభ్యర్ధులతో పాటు విభయకమ్యూనిస్టుల అభ్యర్ధులు నామినేషన్ చించి వేయటం భౌతిక దాడులకు దిగటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఆంధ్రప్రదేశ్ ని బీహార్ ఆంధ్రగా మార్చిన అధికార పార్టీకి అన్ని రోజులు ఇలాగే ఉండమన్న విషయం గుర్తుంచుకొవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు సంయమనం పాటిస్తున్నారని భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు కూటమి నాయకులు బాధ్యత వహించవలసి ఉంటుందని హుస్సేన్‌రెడ్డి అన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## - ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలు పరిశీలన

## - ప్రజలు పోలీసులకు సహకరించాలి

## - గ్రామ పెద్దలతో మాట్లాడిన బాపట్ల డీఎస్పీ





**పర్చూరు, అక్టోబర్25, ప్రభాతవార్త**
పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతుకట్ల , వీరన్నపాలెం, చెరుకూరు గ్రామాల్లో బాపట్ల డీఎస్పీ ఆదివారం పర్యటించి,పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి పోలీసు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల పెద్దలతో మాట్లాడి,ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలని, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనికోరారు.ఈ పర్యటనలో మార్టూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నాగభూషణం, పర్చూరు ఎస్ఐ పి.అంకమ్మరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బరి నుండి తప్పకుంటున్నట్లు ప్రకటించిన స్వతంత్ర అభ్యర్థి ప్రతాపరెడ్డి





**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
గిద్దలూరు మున్సిపాలిటీ ఎన్డీయే కూటమి ఛైర్మెన్ అభ్యర్థి డాక్టర్ జేవి నారాయణ విజయమే లక్ష్యంగా పని చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, రాష్ట్ర బిజేపి మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూటమి శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కూటమి ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తుముల మాట్లాడుతూ ఛైర్మెన్ అభ్యర్థి విషయంలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా స్వతంత్ర నిర్ణయాలతో ముందుకు వెళ్ళడం జరిగిందన్నారు.దీంతో కొంత గందరగోళం నెలకొందన్నారు. ఎన్డీయే కూటమి ధర్మాన్ని, అధినాయకుల ఆదేశాలను తూచా తప్పక పాటించాల్సి ఉందన్నారు.మనం తీసుకునే నిర్ణయం ఎన్డీయేకు అనుగుణంగా గెలుపు దిశగా ముందుకు పోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో గిద్దలూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థి డాక్టర్ జేవీ నారాయణతో పాటు బరిలో ఉన్న కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేసి..ఎన్డీయే బలపరిచిన అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ ఛైర్మెన్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలో ఉన్న పాలుగుళ్ల శివ సాయి ప్రతాప్ రెడ్డి తాను పోటీ నుండి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. కూటమి అభ్యర్థికి పూర్తి మద్దతు ఇస్తానని ప్రకటించారు. సమావేశంలో గుంటూరు జిల్లా బిజేపి అధ్యక్షులు, మార్కాపురం జిల్లా ఎన్నికల ఇన్‌చార్జీ కే.శ్రీనివాస యాదవ్, జిల్లా బిజేపి అధ్యక్షులు కృష్ణారావు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్మెన్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన పాలుగుళ్ళ శివసాయి ప్రతాపరెడ్డి పోటీ నుండి తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో పాటుగా సంపూర్ణ మద్దతు ఇవ్వడం రాజకీయంగా ఒక కీలకమైన పరిణామం.

# ఏపీ ఎస్ ఆర్ ఎమ్ ఆధ్వర్యంలో ఏఐ సదస్సు

## - మేనేజ్మెంట్ రంగంలో ఏఐ వినియోగం పరిశోధనలో నూతన అవకాశాలపై నిపుణుల చర్చలు

**మంగళగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలోని పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఆదివారం కృత్రిమ మేధస్సుపై ప్రత్యేక సదస్సు జరిగింది. ఏఐ రంగంలో నిపుణులుగా పేరున్న ప్రముఖులు హాజరై మేనేజ్మెంట్ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం, పరిశోధనలో నూతన అవకాశాలపై చర్చించారు. ఏఐ యుగంలో మేనేజ్‌మెంట్ పరిజ్ఞాన అభివృద్ధి, పరిశోధనలో కొత్త దిశలు - భవిష్యత్ అవకాశాలు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు.కృత్రిమ మేధస్సుతో మేనేజ్‌మెంట్ ను పునఃసమీక్షించడం" అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సులో కృత్రిమ మేధస్సు, ఆర్థిక నమూనాలు, ప్రపంచ సంస్థాగత మార్పుల మధ్య పరిణామం చెందుతున్న సంబంధాలపై నిపుణులు కీలకమైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎస్ఆర్ఎం గ్రూప్ సలహాదారు ప్రొఫెసర్ సౌమిత్ర దత్తా తన కీలకోపన్యాసంలో ఇంజినీరింగ్ రంగంలో పురోగతికి, ఆధునిక డిజిటల్ వ్యవస్థలకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరించారు. కృత్రిమ మేధస్సు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయాలు క్రమంగా జరిగే మార్పులకే పరిమితం కాకుండా నిరంతర అభ్యాసం, ప్రయోగాలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వాలని ఆయన పేర్కొన్నారు. కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలు కొన్ని సంపన్న దేశాలకే పరిమితమవుతున్నాయని ప్రస్తావిస్తూ,ప్రపంచవ్యాప్త ఆవిష్కరణల్లో భాగస్వాములు కావాలంటే భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సాంకేతిక సామర్థ్యాలను, పరిశోధనా నెట్‌వర్క్‌లను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అషయ్ కదమ్ మాట్లాడుతూ,వ్యాపార విద్యా పాఠ్య ప్రణాళికలో ఏఐని అంతర్భాగంగా మారుస్తున్నట్లు వివరించారు. విభాగాల రోజువారీ కార్యకలాపాల్లో కృత్రిమ మేధస్సును అనుసంధానించడంతోపాటు, బోధన మరియు పరిశోధనలో ఏఐ సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చర్యలు మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడమే కాకుండా,పారి స్కూల్ ఆఫ్ బిజినెస్‌ను సంపూర్ణంగా ఏఐ ఆధారిత విద్యాసంస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు.విశ్వవిద్యాలయం విస్తృత లక్ష్యాలను ప్రస్తావిస్తూ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీఏపీ పరిశోధన విభాగం డీన్ ప్రొఫెసర్ రంజిత్ థాపా మాట్లాడుతూ, ప్రపంచ పరిశోధనా రంగంలో ఉన్నత స్థానాన్ని సాధించాలంటే మేధోసాంకేతికత ఆధారిత వాతావరణాలకు అనుగుణంగా మారడం అవసరమని పేర్కొన్నారు.ఈ సదస్సులో విద్యావేత్తలు, విద్యాసంస్థల నాయకులు, పరిశోధకులు పాల్గొని, వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఉన్నత విద్య, ఆర్థిక వ్యవస్థలు, మానవ వనరులపై చూపుతున్న ప్రభావాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో వాటి పరిణామాలను చర్చించారు.

### భీమిరెడ్డి సుగుణ భౌతికకాయానికి డాక్టర్ గోపిరెడ్డి నివాళులు

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25, ప్రభావార్త**
నరసరావుపేట మంలం రంగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన భీమిరెడ్డి సుగుణ ఆదివారం కన్నుమూశారు. మరణవార్త తెలుసుకున్న పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుగుణ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకుతన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### ఎంపీ శ్రీకృష్ణదేవరాలును మర్యాదపూర్వంగా కలిసిన కపలవాయి కుటుంబ సభ్యులు....

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25, ప్రభావార్త**
నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాలును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంగారు, వెండి నగల వర్తక సంఘం అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వంగా కలిశారు. గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో కపలవాయి విజయ్ కుమార్ తన కుటుంబ సభ్యులు కలిశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ జ్ఞానేశ్వరి, డాక్టర్ చింతా రామకృష్ణ, డాక్టర్ వాసవితో కలిసి ఎంపీని కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాలుతో కపిలవాయి విజయ్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ చేస్తున్న రామకృష్ణను సత్కరించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త**
రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ( టెక్నికల్ )గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న ప్రత్తిపాటి రామకృష్ణ రిటైర్మెంట్ కార్యక్రమం గుంటూరు నగరంలోని వి కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉద్యోగ విరమణ చేస్తున్న రామకృష్ణను దుస్సాలువతో సత్కరించి, అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న రామకృష్ణ సేవలను కొనియాడుతూ, వారి మిగిలిన శేష జీవితాన్ని ప్రజా సేవకు కృషి చేయాలని మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. అనంతరం ప్రత్తిపాటి రామకృష్ణ మనవరాలి మొదటి పుట్టినరోజు సందర్భంగా, ఆ చిన్నారి యశ్విక అన్వి ను ఆశీర్వదించి, కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు...

### చిలకలూరిపేట పురపాలక ఎన్నికలపై తుది జాబితా విడుదల

**చిలకలూరిపేట,అక్టోబరు 25,ప్రభాతవార్త**
తుది జాబితా ప్రకారం చిలకలూరిపేట మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థులు 5 గురు మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు 89 మంది పోటీలో ఉన్నట్లు తెలిపిన ఎన్నికల అధికారులుపోటీ చేయు చైర్ పర్సన్ మరియు వార్డు సభ్యులు అందరూ తేదీ.26.10.2026 సోమవారం ఉదయం 10.00 గంటలకు శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపము నందు జరుగు మీటింగ్ నకు హాజరు కావాలన్న ఎన్నికల అధికారులు పోలింగ్ జరుగు తేదీ 01.11.2026, ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రము 5.00 గంటల వరకు 03.11.2026 న చిలకలూరిపేట ఏఎంజీ జూనియర్ కాలేజీలో ఉదయం 8.00 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని అధికారులు తెలిపారు.